**అజర్‌బైజాన్‌లోని బాకులో జరిగిన 7వ సిఐ సిఎ శిఖరాగ్ర సమావేశంలో భారతదేశం పాల్గొంటుంది**

విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కీర్తి వర్ధన్ సింగ్ (ఎంఒఎస్) 2026 అక్టోబర్, 15న అజర్‌బైజాన్‌లోని బాకూలో జరిగిన ఆసియాలో పరస్పర చర్యలు, విశ్వాస నిర్మాణ చర్యల సదస్సు (సిఐసిఎ) 7వ శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. 7వ సిఐసిఎ శిఖరాగ్ర సమావేశంలో సభ్య దేశాలు ప్రాంతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించడం, ఆసియాలో శాంతిని ప్రోత్సహించడం వంటి అంశాలపై చర్చించాయి.

2. ప్లీనరీ సమావేశంలో ప్రసంగిస్తూ, వసుధైవ కుటుంబకం అనే భారతదేశ మార్గదర్శక తత్వాన్ని ప్రస్తావించిన సహాయ మంత్రి (ఎంఒఎస్), సమ్మిళిత, ఏకాభిప్రాయ ఆధారిత బహుపాక్షిక సహకారాన్ని ప్రోత్సహించడంలో భారతదేశం దృఢ నిబద్ధతను పునరుద్ఘాటించారు. సిఐసిఎ కార్యకలాపాల్లో భారత్ చురుకైన భాగస్వామ్యాన్ని సహాయ మంత్రి ఎంఒఎస్ ప్రముఖంగా ప్రస్తావిస్తూ, అన్ని రకాల ఉగ్రవాదంపై పోరాటంలో సిఐసిఎ సభ్య దేశాలన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రాంతీయ అనుసంధాన ప్రాజెక్టులన్నీ పారదర్శకంగా, ఆర్థికంగా ఆచరణ సాధ్యంగా, సమ్మిళితంగా ఉండాలని, అలాగే అన్ని సభ్య దేశాల జాతీయ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవించాలని సహాయ మంత్రి (ఎంఒఎస్) పునరుద్ఘాటించారు.

3. 7వ సిఐసిఎ శిఖరాగ్ర సదస్సులో బాకు ప్రకటనను ఆమోదించారు. ఈ ప్రకటనలో ఆసియా అభివృద్ధి లక్ష్యాల సాధనకు, విశ్వాస నిర్మాణ చర్యల అన్ని కోణాల్లోనూ అనుసంధానత, డిజిటలీకరణ, సుస్థిర వృద్ధి ప్రాధాన్యతను ప్రత్యేకంగా ప్రస్తావించారు.

4. సిఐసిఎ వ్యవస్థాపక సభ్య దేశమైన భారత్, ఆసియా దేశాల మధ్య సమ్మిళిత చర్చలు, ఏకాభిప్రాయ సాధన, సహకారాన్ని ప్రోత్సహించే కీలక వేదికగా సిఐసిఎ ప్రక్రియను బలోపేతం చేయడంలో తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది.

న్యూఢిల్లీ

15 అక్టోబర్, 2026